# పాస్‌పోర్టుల చట్టము, 1967

## (1967 లోని 15వ చట్టము)

(24 జూన్, 1967)

భారత పౌరులు మరియు ఇతర వ్యక్తులు భారతదేశము నుండి బయలుదేరుటను క్రమబద్ధము చేయుటకు పాస్‌పోర్టులు మరియు ప్రయాణ పత్రములు జారీచేయుటకు మరియు అందుకు ఆనుషంగికమైన లేక సహాయకమైన విషయములు నిబంధన చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదునెనిమిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

1. (1) ఈ చట్టమును పాస్‌పోర్టుల చట్టము, 1967 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది, యావద్భారతదేశమునకు విస్తరించును మరియు భారతదేశము వెలుపలనున్న భారత పౌరులకు కూడ వర్తించును.

2. ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,— నిర్వచనములు.

(ఎ) "బయలుదేరుట" అనగా దాని వ్యాకరణ రూపాంతరములు మరియు సజాతీయ పదములలో, భారతదేశము నుండి జల, భూమి లేక వాయు మార్గమున బయలుదేరుట అని అర్థము;

(బి) "పాస్‌పోర్టు" అనగా ఈ చట్టము క్రింద జారీచేయబడిన లేక జారీ చేయబడినట్లు భావింపబడిన పాస్‌పోర్టు అని అర్థము;

(సి) "పాస్‌పోర్టు ప్రాధికారి" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల క్రింద పాస్‌పోర్టులు లేక ప్రయాణ పత్రములు జారీచేయుటకు అధికారము పొందిన అధికారి లేక ప్రాధికారి అని అర్థము మరియు ఈ పదపరిధి యందు కేంద్ర ప్రభుత్వము చేరియుండును;

(డి) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(ఇ) "ప్రయాణ పత్రము" అనగా ఈ చట్టము క్రింద జారీచేయబడిన లేక జారీచేయబడినట్లు భావింపబడిన ప్రయాణ పత్రము అని అర్థము.

3. ఏ వ్యక్తియైనను ఈ విషయమున చెల్లెడి పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము కలిగియున్ననే తప్ప, భారతదేశము నుండి బయలుదేరరాదు లేక బయలుదేరుటకు ప్రయత్నించరాదు. భారతదేశము నుండి బయలుదేరుటకు పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,—

(ఎ) "పాస్‌పోర్టు" అను పదపరిధియందు ఏదేని విదేశీ ప్రభుత్వము యొక్క ప్రాధికారము ద్వారా లేక ప్రాధికారము క్రింద జారీచేయబడినదైయుండి అది ఏ తరగతి పాస్‌పోర్టులకు చెందినదో దాని విషయమున, పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 క్రింద విహితపరచబడిన షరతులను పూర్తిచేయు పాస్‌పోర్టు చేరియుండును.

1920 లోని 34వది.

(బి) "ప్రయాణ పత్రము" అను పదపరిధియందు ఏదైన విదేశీ ప్రభుత్వము యొక్క ప్రాధికారము ద్వారా లేక ప్రాధికారము క్రింద జారీచేయబడినదై యుండి విహితపరచబడిన షరతులను పూర్తిచేయు ప్రయాణ పత్రము చేరియుండును.

పాస్‌పోర్టు మరియు ప్రయాణ పత్రముల తరగతులు.

4. (1) ఈ చట్టము క్రింద. ఈ క్రింది తరగతి పాస్‌పోర్టులు జారీచేయవచ్చును. అవేవనగా:-

(ఎ) మామూలు పాస్‌పోర్టు;

(బి) అధికార పాస్‌పోర్టు;

(సి) రాజ్య దౌత్య సంబంధిత (డిప్లొమాటిక్) పాస్‌పోర్టు;

(2) ఈ చట్టము క్రింద ఈ క్రింది తరగతి ప్రయాణ పత్రములు జారీచేయవచ్చును. అవేవనగా:-

(ఎ) భారతదేశములో ప్రవేశమునకు వ్యక్తికి ప్రాధికారమొసగు అత్యయిక సర్టిఫికేటు;

(బి) వ్యక్తిని గుర్తుపట్టుటకై ఇచ్చిన గుర్తింపు సర్టిఫికెట్టు;

(సి) విహితపరచబడినట్టి ఇతర సర్టిఫికెట్టు లేక పత్రము;

(3) కేంద్ర ప్రభుత్వము ఈ విషయమున వాడుక మరియు ఆచారము ననుసరించి ఈ చట్టము క్రింద ఉపపరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2)లో క్రమముగా నిర్దేశించబడిన ఏయే తరగతుల పాస్‌పోర్టులు మరియు ప్రయాణ పత్రములు ఏయే వ్యక్తులకు జారీచేయవచ్చునో విహితపరచవలెను.

పాస్‌పోర్టులు, ప్రయాణపత్రములు మొదలగు వాటి కొరకు దరఖాస్తులు మరియు వాటిపై ఉత్తరువులు.

5. (1) దరఖాస్తులో నిర్దిష్టపరచబడినట్టి విదేశము లేక (ఏదేని పేర్కొనబడిన విదేశము కానట్టి) దేశములను సందర్శించవడానికి ఈ చట్టము క్రింద పాస్‌పోర్టు జారీచేయుటకైన దరఖాస్తులను పాస్‌పోర్టు ప్రాధికారికి దాఖలు చేయవచ్చును మరియు దానికి పాస్‌పోర్టులు మరియు ఇతర ప్రయాణపత్రములను జారీచేయుటలో ప్రత్యేక ప్రతిభూతి కాగితము, ముద్రణ, లామినేషన్ మరియు దానికి సంబంధించిన ఇతర వివిధ సేవల కొరకైన వ్యయమును భరించుటకుగాను విహితపరచినట్టి ఫీజును జతపరచవలెను.

విశదీకరణ:— ఈ పరిచ్ఛేదములో "పేర్కొనబడిన విదేశము" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా కేంద్ర ప్రభుత్వము. ఈ విషయములో నిర్దిష్టపరచినట్టి విదేశము అని అర్థము.

(1ఏ) (i) పేర్కొనబడిన విదేశమును సందర్శించుటకు ఈ చట్టము క్రింద పాస్‌పోర్టు జారీకి లేదా;

(ii) దరఖాస్తులో నిర్దిష్టపరచబడినట్టి విదేశము లేదా (పేర్కొనబడిన విదేశములతో సహా) దేశములను సందర్శించుటకు ఈ చట్టము క్రింద ప్రయాణపత్రము జారీకి లేదా ఈ పరిచ్ఛేదము క్రింద పేర్కొనబడిన పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రముపై పృష్ఠాంకిత కొరకు దరఖాస్తును పాస్‌పోర్టు ప్రాధికారికి దాఖలు చేయవచ్చును మరియు దానికి విహితపరచబడినట్టి ఫీజు (ఏదైనా ఉన్నచో), యాభై రూపాయలకు మించనట్టి ఫీజును జతపరచవలెను.

(1బి) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతి దరఖాస్తు, విహితపరచినట్టి ప్రరూపములోను మరియు అట్టి వివరములను కలిగివుండవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తు అందిన మీదట పాస్‌పోర్టు ప్రాధికారి తాను అవసరమని తలచునట్టి పరిశీలన (ఏదేని ఉన్నచో) దానిని చేసిన తరువాత ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా,—

(ఎ) దరఖాస్తులో నిర్దిష్టపరచబడిన విదేశము లేక విదేశములను గూర్చి, పేటీవ్రాతతో పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రములు జారీచేయవలెను లేక సందర్భానుసారముగా, పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రముపైన పేటీ వ్రాయవలెను; లేక

(బి) దరఖాస్తులో నిర్దిష్టపరచబడిన ఒకటి లేక అంతకెక్కువ విదేశములను గూర్చి పేటీవ్రాతతో పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము జారీచేయవలెను లేక సందర్భానుసారముగా పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రముమీద పేటీ వ్రాయవలెను మరియు ఇతర దేశము లేక దేశములను గూర్చి పేటీ వ్రాయుటకు నిరాకరించవలెను; లేక

(సి) పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము జారీచేయుట నిరాకరించవలెను లేక, సందర్భానుసారముగా, పాస్‌పోర్టు మీద లేక ప్రయాణ పత్రము మీద ఏదేని పేటీ వ్రాయుట నిరాకరించవలెను.

(3) ఎవరేని వ్యక్తియొక్క దరఖాస్తు మీద ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) లేక ఖండము (సి) క్రింద పాస్‌పోర్టు ప్రాధికారి ఉత్తరువు చేసిన యెడల, అట్టి ఉత్తరువు చేయుటకు గల కారణముల సంక్షిప్త కథనమును వ్రాతమూలకముగా రికార్డుచేసి అట్టి నకలు ఒసగుటకు, అది భారతదేశము యొక్క సార్వభౌమత మరియు అఖండతకు, భారతదేశ భద్రతకు, ఏదేని విదేశ రాజ్యముతో భారతదేశ స్నేహ సంబంధములకు సంబంధించిన హితములకుగాని జనసామాన్యము యొక్క హితమునకు గాని భంగము కలిగించునదని ఏ సందర్భములోనైనను పాస్‌పోర్టు ప్రాధికారి అభిప్రాయపడిననే తప్ప, ఆ వ్యక్తి అడిగిన మీదట అదే నకలు ఒసగవలెను.

6. (1) ఈ చట్టము యొక్క ఇతర నిబంధనలకు లోబడి, ఏ దేశమునైనను సందర్శించుటకు పాస్‌పోర్టు ప్రాధికారి 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (బి) లేక ఖండము (సి) క్రింద ఈ క్రింది ఒకటి లేక అంతకెక్కువ కారణములపై పేటీ వ్రాయుటకు నిరాకరించవలెను మరియు ఏ ఇతర కారణముపైకాక, అవేవనగా:— పాస్‌పోర్టులు, ప్రయాణపత్రములు మొదలగు వాటిని నిరాకరించుట.

(ఎ) ఆ దరఖాస్తుదారు అట్టి దేశములో భారతదేశము యొక్క సార్వభౌమత మరియు అఖండతకు భంగకరమైన కార్యకలాపములలో నిమగ్నుడయినాడని లేక కాగలడని;

(బి) అట్టి దేశములో ఆ దరఖాస్తుదారుని ఉనికి భారతదేశ భద్రతకు హానికరమగునని లేక కాగలదని;

(సి) అట్టి దేశములో ఆ దరఖాస్తుదారుని ఉనికి, ఆ దేశము లేక ఏదేని ఇతర దేశముతో, భారతదేశ స్నేహ సంబంధములు భంగకరమగునని లేక కాగలదని;

(డి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో, అట్టి దేశములో ఆ దరఖాస్తు దారుని ఉనికి ప్రజాహితము మేరకు ఉండదని;

(2) ఈ చట్టము యొక్క ఇతర నిబంధనలకు లోబడి, ఏ విదేశమునైనను చూచుటకు, పాస్‌పోర్టు ప్రాధికారి, 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) లోని ఖండము (సి) క్రింద ఒకటి లేక అంతకెక్కువ క్రింది కారణములపై మరియు ఏ ఇతర కారణముపై కాక పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము జారీచేయుట నిరాకరించ వలెను, అవేవనగా:-

(ఎ) ఆ దరఖాస్తుదారు భారతదేశ పౌరుడు కాదని;

(బి) ఆ దరఖాస్తుదారు భారతదేశము వెలుపల, భారతదేశము యొక్క సార్వభౌమత మరియు అఖండతకు భంగకరమైన కార్యకలాపములలో నిమగ్నమయి నాడని లేక కాగలడని;

(సి) ఆ దరఖాస్తుదారు భారతదేశము నుండి బయలుదేరుట భారతదేశ భద్రతకు హానికరమగునని లేక కాగలదని;

(డి) భారతదేశము బయట ఆ దరఖాస్తుదారుని ఉనికి, ఏదేని విదేశముతో భారతదేశమునకు స్నేహ సంబంధములకు భంగము కలిగించునని లేక కలిగింపగలదని;

(ఇ) ఆ దరఖాస్తుదారు, అతని దరఖాస్తుకు అయిదు సంవత్సరముల అవ్యవహితపూర్వము ఎప్పుడైనా, ఏదైనా నైతిక పతనముతో కూడి అపరాధమునకు భారతదేశములోని న్యాయస్థానముచే దోషస్థాపితుడై తద్విషయమును గూర్చి రెండు సంవత్సరములకు తక్కువ కాకుండ కారావాసమునకు దండనోత్తరువుకు గురియైనాడని;

(ఎఫ్) ఆ దరఖాస్తుదారు చేసినట్లు చెప్పబడిన అపరాధమును గూర్చి చర్యలు భారతదేశములోని క్రిమినలు న్యాయస్థానమునందు జరుగుచున్నవని;

(జి) ఆ దరఖాస్తుదారు హాజరగుటకు వారంటు లేక సమనులు లేక అరస్టు వారంటు తత్సమయమున అమలులో ఉన్న ఏదైన చట్టము క్రింద న్యాయస్థానముచే జారీచేయబడినదని లేక ఏదైనా అట్టి న్యాయస్థానము దరఖాస్తుదారు భారతదేశము నుండి బయలుదేరుటను నిషేధించుచూ ఉత్తర్వు చేయబడినదని;

(హెచ్) ఆ దరఖాస్తుదారు తిరిగి స్వదేశమునకు పంపబడినాడని మరియు అట్లు తిరిగి స్వదేశమునకు పంపుటకు సంబంధించిన ఖర్చు తిరిగి చెల్లించబడలేదని;

(ఐ) ఆ దరఖాస్తుదారుకు పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము జారీచేయుట కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో ప్రజాహితము దృష్ట్యా ఉచితము కాదని.

పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రముల కాలావధి.

7. పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము ముందుగా ప్రతిసంహరణ చేసిననే తప్ప, విహితపరచబడునట్టి కాలావధివరకు అమలునందుండుట కొనసాగును మరియు వేరువేరు పాస్‌పోర్టులు లేక ప్రయాణ పత్రములు లేక అట్టి ప్రతి తరగతి క్రింద వేరువేరు విభాగముల పాస్‌పోర్టులు లేక ప్రయాణ పత్రములకు వేరువేరు కాలావధులు విహితపరచవచ్చును.

అయితే ఆ పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము విహితపరచబడిన కాలావధి కంటె స్వల్ప కాలావధికి కూడ జారీచేయవచ్చును—

(ఎ) ఎవరికి అపేక్షితమో ఆ వ్యక్తి కోరినచో; లేక

(బి) పాస్‌పోర్టు ప్రాధికారి ఏ కేసులోనైనా స్వల్ప కాలావధికి పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము జారీచేయవలెనని భావించినచో దరఖాస్తుదారుకు వ్రాత మూలకముగా కారణములను తెలియపరచవలెను.

*పాస్‌పోర్టు కాలావధిని పొడిగించుట.*

8. 7వ పరిచ్ఛేదము క్రింద విహితపరచిన కాలావధికన్న స్వల్ప కాలావధికి పాస్‌పోర్టు జారీచేయబడినయెడల, పాస్‌పోర్టు ప్రాధికారి వ్రాతమూలకముగా లికార్డు చేయబడునట్టి కారణములవల్ల ఇతర విధముగా నిర్ణయించిననే తప్ప (ఆ స్వల్ప కాలావధి విహితపరచినట్టి కాలావధికన్న మించరాదనుటతో సహా) తదుపరి కాలావధికి పొడిగింపదగినదై ఉండవలెను మరియు ఈ చట్టములోని నిబంధనలు దాని జారీకి వర్తించునట్లుగానే అట్టి పొడిగింపుకు కూడా వర్తించవలెను.

*పాస్‌పోర్టుల మరియు ప్రయాణపత్రముల యొక్క షరతులు మరియు ప్రరూపములు.*

9. ఏ షరతులకు లోబడి మరియు ఏ ప్రరూపములలో పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము జారీచేయవలెనో లేదా నవీకరించవలెనో అది విహితపరచబడినట్లిదై యుండవలెను:

అయితే వేరువేరు తరగతుల పాస్‌పోర్టులు లేక ప్రయాణ పత్రములకు లేక అట్టి ప్రతి తరగతి క్రింద వేరువేరు వర్ణముల పాస్‌పోర్టుల లేక ప్రయాణ పత్రములకు వేరువేరు షరతులు మరియు వేరువేరు ప్రరూపములు విహితపరచదగియుండును:

అంతేకాక పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము విహితపరచబడిన షరతులకు అదనముగా, కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమోదముతో పాస్‌పోర్టు ప్రాధికారి ఏదేని ప్రత్యేకమైన కేసులోనైనను విధించినట్టి ఇతర షరతులను కలిగియుండవచ్చును.

*పాస్‌పోర్టు మరియు ప్రయాణపత్రముల యొక్క మార్పు, పరిబద్ధము మరియు ప్రతిసంహరణ.*

10. (1) 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను లేక 19వ పరిచ్ఛేదము క్రింది ఏదేని అధిసూచనను దృష్టియందుంచుకొని పాస్‌పోర్టు ప్రాధికారి, పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము మీది పేటీవ్రాతను మార్పు లేక రద్దు చేయవచ్చును లేక విహితపరచబడిన షరతులు కానట్టి ఏ షరతులకులోనై పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము జారీచేయబడినదో ఆ షరతులను కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో మార్పు లేక రద్దు చేయవచ్చును మరియు ఆ ప్రయోజనము కొరకు పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము కలిగిన వ్యక్తిని వ్రాతమూలకమైన నోటీసు ద్వారా, నోటీసులో నిర్దిష్టపరచబడిన కాలావధిలో పాస్‌పోర్టును లేక ప్రయాణ పత్రమును పాస్‌పోర్టు ప్రాధికారికి ఇచ్చివేయమని కోరవచ్చును మరియు నోటీసును పాస్‌పోర్టు కలిగియున్న వ్యక్తి పాటించవలెను.

(2) పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము కలిగియున్న వ్యక్తి దరఖాస్తుపై మరియు కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో కూడా పాస్‌పోర్టు ప్రాధికారి పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము యొక్క షరతులు (విహితపరచబడిన షరతులు కానట్టివి) మార్పు చేయవచ్చును లేక రద్దు చేయవచ్చును.

(3) పాస్‌పోర్టు ప్రాధికారి పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రమును పరిబద్ధము చేయవచ్చును లేక పరిబద్ధము చేయించవచ్చును లేక ప్రతిసంహరణ చేయవచ్చును లేక ప్రతిసంహరణ చేయించవచ్చును.

(ఎ) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి దానిని అక్రమముగా స్వాధీనమునందు కలిగియున్నాడని పాస్‌పోర్టు ప్రాధికారి తృప్తిచెందినచో;

(బి) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము, ముఖ్యమైన సమాచారమును కప్పిపుచ్చుట ద్వారా లేక పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి లేక అతని తరఫున ఏ ఇతర వ్యక్తి అయినా ఇచ్చిన తప్పుడు సమాచారము ఆధారంగా పొందినచో;

అయితే అట్టి పాస్‌పోర్టు కలిగియున్న వ్యక్తి ఇతర పాస్‌పోర్టు పొంది యున్నచో, పాస్‌పోర్టు ప్రాధికారి అట్టి ఇతర పాస్‌పోర్టును పరిబద్ధము చేయవలెను లేక పరిబద్ధం చేయించవలెను లేక ప్రతిసంహరణ చేయవలెను లేక చేయించవలెను;

(సి) పాస్‌పోర్టు ప్రాధికారి భారతదేశము యొక్క సార్వభౌమత మరియు అఖండతకు, భారతదేశ భద్రతకు, ఏదేని విదేశ రాజ్యముతో భారతదేశ స్నేహ సంబంధములకు సంబంధించిన హితములకు గాని, జనసామాన్యము యొక్క హితమునకు గాని అట్లు చేయుట అవసరమని భావించినచో;

(డి) ఆ పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి, పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము జారీచేసిన తరువాత ఎప్పుడైనను, నైతిక పతనముతో కూడియున్న అపరాధమునకు భారతదేశములోని ఏదేని న్యాయస్థానముచే దోషస్థాపితుడై మరియు ఆ విషయమును గూర్చి రెండు సంవత్సరములు తక్కువ కాకుండ కారావాసమునకు దండనోత్తరువేయబడినచో;

(ఇ) ఆ పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి చేసినట్లు చెప్పబడిన అపరాధమును గూర్చి చర్యలు భారతదేశములోని క్రిమినలు న్యాయస్థానమునందు జరుగుచున్నచో;

(ఎఫ్) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము యొక్క ఏ షరతులనైనను ఉల్లంఘించినచో;

(జి) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి, దానిని ఇచ్చివేయవలెనని ఉపపరిచ్ఛేదము (1) క్రింద కోరబడిన నోటీసును పాటించనిచో;

(హెచ్) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి హాజరగుటకు వారంటు లేక సమనులు లేక అరెస్టు వారంటు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద న్యాయస్థానముచే జారీచేయబడెనని పాస్‌పోర్టు ప్రాధికారి నోటీసుకు తీసుకువచ్చినచో లేక ఏదేని అట్టి న్యాయస్థానము పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తి భారతదేశము నుండి బయలుదేరుటను నిషేధించుచు ఉత్తరువు చేసినచో మరియు వారంటు లేక సమనులు అట్లు జారీచేయబడెనని లేక ఉత్తరువు అట్లు చేయబడెనని పాస్‌పోర్టు ప్రాధికారి తృప్తిపడినచో;

(4) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రమును దానిని కలిగిన వ్యక్తి యొక్క దరఖాస్తుపై కూడ పాస్‌పోర్టు ప్రాధికారి ప్రతిసంహరణ చేయవచ్చును.

(5) పాస్‌పోర్టు ప్రాధికారి ఉపపరిచ్ఛేదము (1) క్రింద పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము మీది వీలీవ్రాతలను మార్పు చేయుచూ లేక రద్దుపరచుచూ లేక షరతులను మార్పు చేయుచు ఉత్తరువు చేసినయెడల లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రమును పరిబద్ధము చేయుచూ లేక ప్రతిసంహరణ చేయుచూ ఉత్తరువు చేసినయెడల, అట్టి ఉత్తరువు చేయుటకు గల కారణముల సంక్షిప్త కథనమును వ్రాతమూలకముగా రికార్డుచేసి, దాని నకలు ఒసగుట భారతదేశము యొక్క సార్వభౌమత మరియు అఖండతకు, భారతదేశ భద్రతకు మరియు ఏదేని విదేశ రాజ్యముతో భారతదేశ స్నేహ సంబంధములకు గాని, జన సామాన్యము యొక్క హితమునకు గాని భంగము కలిగించునదని ఏ సందర్భములోనైనను పాస్‌పోర్టు ప్రాధికారి అభిప్రాయపడిననే తప్ప, పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము కలిగిన వ్యక్తి అడిగిన మీదట అట్టి నకలు ఒసగవలెను.

(6) ఏ కారణముపై పాస్‌పోర్టు ప్రాధికారి పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము పరిబద్ధము చేయదగునో లేక ప్రతిసంహరణ చేయదగునో అదే కారణముపై పాస్‌పోర్టు ప్రాధికారికి అధీనస్థుడైన ప్రాధికారి వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా దానిని పరిబద్ధము చేయవచ్చును లేక పరిబద్ధము చేయించవచ్చును లేక ప్రతిసంహరణ చేయవచ్చును. మరియు ఈ పరిచ్ఛేదములోని పై నిబంధనలు, అట్టి ప్రాధికారి పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము పరిబద్ధము లేక ప్రతిసంహరణ చేయుటకు సంబంధించినంతవరకు వర్తించవలెను.

(7) న్యాయస్థానము ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేసిన నియమముల క్రింద పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము కలిగిన వ్యక్తిని దోషస్థాపితుని చేసినపుడు పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రమును కూడ ప్రతిసంహరణ చేయవచ్చును:

అయితే అప్పీలుపై లేక ఇతర విధముగా దోషస్థాపన త్రోసివేయబడినచో ప్రతిసంహరణ చెల్లదు;

(8) ఉపపరిచ్ఛేదము (7) క్రింద ప్రతిసంహరణ ఉత్తరువును అప్పీలు న్యాయస్థానము లేక పునరీక్షణాధికారములు వినియోగించునపుడు ఉన్నత న్యాయస్థానము కూడ చేయవచ్చును.

(9) ఈ పరిచ్ఛేదము క్రింద పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము ప్రతిసంహరణ చేసిన మీదట, దానిని కలిగియున్న వ్యక్తి పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రము అప్పటికే పరిబద్ధము చేయబడనిచో, జాప్యము చేయకుండా దానిని ప్రతిసంహరణ చేసిన ప్రాధికారికి లేక ప్రతిసంహరణ చేసిన ఉత్తరువులో ఈ విషయమై నిర్దిష్టపరచబడినట్టి ఇతర ప్రాధికారికి ఇచ్చివేయవలెను.

కొన్ని కేసులలో పాస్‌పోర్టులను లేదా ప్రయాణ పత్రములను నిలిపివేయుట.

10ఏ. (1) 10వ పరిచ్ఛేదములో నున్న నిబంధనల వ్యాపకతకు భంగము కలుగకుండా, కేంద్ర ప్రభుత్వము లేదా ఎవరేని నియోగించబడిన అధికారి, 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) ఖండము (సి) క్రింద పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రము పరిబద్ధము చేయుటకు లేదా పరిబద్ధం లేదా ప్రతిసంహరణ చేయబడవలసి ఉన్నదని రూఢిగా విశ్వసించినచో మరియు ఆ విధంగా చేయుట ప్రజాహితము దృష్ట్యా అది అవసరమయినప్పుడు, ఆ ప్రభుత్వం లేదా ఆయన,—

(ఎ) ఏదేని అట్టి పాస్‌పోర్టును లేదా ప్రయాణ పత్రమును ఉత్తరువు ద్వారా, తక్షణ ప్రభావంతో నిలిపివేయవచ్చును;

J-7-3

(బి) నాలుగు వారములకు మించని కాలావధికి ఏదేని పాస్‌పోర్టును లేదా ప్రయాణ పత్రమును శాసనమాన్యము కానిదిగా చేయుమా అట్టి ఇతర సముచిత ఉత్తరువును జారీచేయువచ్చును;

అయితే, కేంద్ర ప్రభుత్వము లేదా నియోగించబడిన అధికారి, సదరు నాలుగు వారముల కాలావధిని 10వ పరిచ్ఛేదము క్రింద పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రమునకు మార్పు, పరిబద్ధము లేదా ప్రతిసంహరణకు సంబంధించిన ప్రొసీడింగులు పూర్తి అగునంతవరకు, పొడిగించుట సముచితమని భావించినచో అది లేదా అతడు వ్రాతమూలకంగా రికార్డు చేయు కారణములచే, ఉత్తరువు ద్వారా అట్లు పొడిగించవచ్చును.

అంతేకాకుండా ఈ ఉప-పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎ) లేదా ఖండము (బి) క్రింద ఉత్తరువు జారీచేయబడిన పాస్‌పోర్టును లేదా ప్రయాణ పత్రమును కలిగియున్న ప్రతి వ్యక్తికి అట్టి ఉత్తరువు జారీచేసిన తేదీ నుండి లెక్కించబడిన ఎనిమిది వారములకు మించని కాలావధిలోపల విన్నవించుకొనుటకు అవకాశము నీయవలెను మరియు ఆ తరువాత, కేంద్ర ప్రభుత్వము, అవసరమైనదని భావించినచో, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద జారీచేసిన ఉత్తరువు మార్చవచ్చును లేదా ఉపసంహరించవచ్చును.

(2) నియోగించబడిన అధికారి, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన ఉత్తరువును వెంటనే విమానాశ్రయం లేదా విమానం ఎక్కు లేదా ఇమిగ్రేషను యొక్క ఏదైనా ఇతర స్థలము వద్దనున్న సంబంధిత ప్రాధికారికి మరియు పాస్‌పోర్టు అధికారికి తెలియజేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దేశించబడినట్టి ప్రతి ప్రాధికారి, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన ఉత్తరువు అందిన వెంటనే, అట్టి ఉత్తరువును అమలు చేయవలెను.

సమా... యు... వర్తమానములు; 10బి. పాస్‌పోర్టుల (సవరణ) చట్టము, 2002 ప్రారంభమునకు ముందు 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రము కలిగియున్న ఎవరైన వ్యక్తిని భారతదేశము వదలి వెళ్ళుటకు పరిమితపరచుమా లేదా ఏ విధంగానైనను నిషేధించుమా కేంద్ర ప్రభుత్వము లేదా నియోగించబడిన అధికారి విమానాశ్రయము వద్ద లేదా విమానము ఎక్కు లేదా ఇమిగ్రేషను యొక్క ఏదేని ఇతర స్థానము వద్ద ఎవరేని ఇమిగ్రేషన్ ప్రాధికారికి ఇచ్చిన ప్రతి సమాచారము 10-ఎ పరిచ్ఛేదము ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువుగా భావించబడవలెను మరియు అట్టి ఉత్తరువు పాస్‌పోర్టుల (సవరణ) చట్టము, 2002 ప్రారంభమునకు ముందు మూడు మాసముల కాలావధికి లేక అట్టి సమాచారము ఇచ్చిన తేదీకి వీటిలో ఏది తరువాత అగునో అప్పటి వరకు అమలులో కొనసాగవలెను.

విశదీకరణ:- 10-ఎ మరియు 10-బి పరిచ్ఛేదముల ప్రయోజనము కొరకు "నియోగించబడిన అధికారి" అనగా కేంద్ర ప్రభుత్వముచే ఆ విధంగా వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా నియోగించబడిన అట్టి అధికారి లేదా ప్రాధికారి అని అర్థము.

అపీళ్లు. 11. (1) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) లేక ఖండము (సి) లేక 7వ పరిచ్ఛేదపు వినాయింపు యొక్క ఖండము (బి) లేక 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద పాస్‌పోర్టు

ప్రాధికారి ఉత్తరువు వలన లేక 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6) క్రింద ఎవరికి పాస్‌పోర్టు ప్రాధికారి అధీనస్థుడో ఆ ప్రాధికారి ఉత్తరువు వలన వ్యథితుడైన ఏ వ్యక్తి అయినను ఆ ఉత్తరువుపై విహితపరచబడునట్టి ప్రాధికారి (ఇందు ఇటు తరువాత అపీలు ప్రాధికారి అని పేర్కొనబడిన) కి మరియు అట్టి కాలావధిలోపల అపీలు చేయవచ్చును:

అయితే కేంద్ర ప్రభుత్వము చేసిన ఏ ఉత్తరువుపైనను అపీలు ఉండదు.

(2) ఏ అపీలైనను దాని కొరకు విహితపరచబడినట్టి కాలావధి ముగిసిన తరువాత చేయబడినచో, స్వీకరింపబడరాదు.

అయితే విహితపరచిన కాలావధిలో అపీలు చేయనందుకు తగినంత కారణ మున్నదని అపీలు ప్రాధికారిని అపీలుదారు తృప్తిపరచినచో, అట్టి కాలావధి తరువాత అపీలును స్వీకరింపవచ్చును.

(3) అపీలు చేయుటకు విహితపరచబడిన కాలావధిని కాలపరిమితి చట్టము,

1963లో 36. 1963 క్రింద కాలపరిమితి అవధులకు సంబంధించిన నిబంధనల ననుసరించి సంగణన చేయవలెను.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతి అపీలును లిఖితపూర్వకమైన అర్జీ ద్వారా చేయవలెను మరియు దానితోపాటు ఏ ఉత్తరువుపై అపీలు చేయబడినదో అట్టి అపీలు నకలును అపీలుదారుకు ఇచ్చినయెడల దాని కారణముల కథనముతో ఒక ప్రతిని సుసంగతమైన రికార్డులు, మరియు దాని సంబంధిత సేవలను కోరుటలో వ్యయము చేయవలసిన ఖర్చుల కొరకు విహితపరచబడిన ఫీజును జతపరచవలెను.

(5) అపీలు పరిష్కరించుటలో, అపీలు ప్రాధికారి విహితపరచినట్టి ప్రక్రియ ననుసరించవలెను.

అయితే అపీలుదారుకు తన కేసున ప్రతినివేదించుకొనుటకు యుక్తమైన అవకాశము ఇచ్చిననే తప్ప ఏ అపీలును పరిష్కరింపరాదు.

(6) ఏ ఉత్తరువుకు ప్రతికూలంగా అపీలు చేయబడినదో ఆ ఉత్తరువును స్థిరపరచుచు, మార్పు చేయుచు లేక విపర్యస్తము చేయుచు అపీలు ప్రాధికారి చేసిన ప్రతి ఉత్తరువు అంతిమమైనదై ఉండును.

అపరాధములు మరియు శాస్తులు. 12. (1) (ఎ) 3వ పరిచ్ఛేదపు నిబంధనలు ఉల్లంఘించిన; లేక

(బి) ఈ చట్టము క్రింద పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము పొందు ఉద్దేశముతో ఎరిగియుండియు ఏదేని తప్పుడు సమాచారము ఒసగిన లేక ఏదేని ముఖ్యమైన సమాచారమును కప్పిపుచ్చిన లేక శాసనసమ్మత ప్రాధికారము లేకుండా పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రములో చేసిన నమోదులు మార్చిన, మార్చుటకు ప్రయత్నించిన లేక మార్పింపచేసిన; లేక

(సి) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రమును (ఈ చట్టము క్రింద జారీచేసినను చేయకున్నను). తనిఖీచేయుటకు దాఖలు చేయవలెనని విహిత ప్రాధికారి అడిగినపుడు అట్లు దాఖలుచేయని; లేక

(డి) ఇంకొక వ్యక్తికి జారీచేసిన పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము ఎరిగి యుండియు ఉపయోగించిన; లేక

(ఇ) తనకు జారీచేసిన పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము ఎరిగి యుండియు ఇంకొక వ్యక్తిని ఉపయోగించుటకు అనుమతించిన వారెవరైనను,

రెండు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక ఐదువేల రూపాయల దాక ఉండగల జుర్మానాతో లేక రెండింటితో శిక్షింపబడవలెను.

(1ఏ) భారతదేశ పౌరుడుకానట్టి:–

(ఎ) తన జాతీయతకు సంబంధించిన సమాచారమును నొక్కిపెట్టుట ద్వారా పాస్‌పోర్టు కొరకు దరఖాస్తు చేసిన లేక పాస్‌పోర్టు పొందిన, లేక

(బి) నకిలీదైన పాస్‌పోర్టును లేక ఏదేని ప్రయాణపత్రము కలిగియున్న,

వారెవరైనను, ఒక సంవత్సరముకన్నా తక్కువకానట్టి కాని అయిదు సంవత్సరముల వరకు పొడిగించగల కాలావధికి కారావాసముతోనూ మరియు పదివేల రూపాయలకు తక్కువకానట్టి కాని, యాభైవేల రూపాయల వరకు పెంచగల జుర్మానాతోను శిక్షింపబడవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద లేక ఉపపరిచ్ఛేదము (1ఎ) క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమునకు దుష్ప్రేరణ చేయు వారెవరైనను, దుష్ప్రేరణ పరిణామముగా దుష్ప్రేరిత కార్యము చేసినచో ఆ అపరాధమునకు ఆ ఉపపరిచ్ఛేదములో నిబంధింపబడిన శిక్షతో శిక్షింపబడవలెను.

(3) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము యొక్క షరతులు లేక ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేసిన ఏదేని నియమము యొక్క ఏదేని నిబంధనను ఉల్లంఘించిన వారెవరైనను ఈ చట్టములో దానికి ఇతరత్రా శిక్ష ఏదియు నిబంధింపబడనిచో మూడు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో లేక అయిదు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో లేక రెండింటితో శిక్షింపబడవలెను.

(4) ఈ చట్టము క్రింద అపరాధమునకు దోషస్థాపితుడై, మరల ఈ చట్టము క్రింద అపరాధమునకు దోషస్థాపితుడైన వారెవరైనను తరువాత అపరాధమునకు నిబంధింపబడిన శాస్తికి రెట్టింపు శాస్తితో శిక్షింపబడవలెను.

13. (1) కేంద్ర ప్రభుత్వముచే ఈ విషయమై సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అధికారము పొందిన కస్టమ్స్ అధికారి ఎవరైనను, సబ్–ఇన్‌స్పెక్టరు హోదాకంటె తక్కువకాని హోదాగల పోలీసు అధికారి లేక వలస అధికారి ఎవరైనను 12వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు ఏదైన అపరాధము చేసెనని యుక్తమైన అనుమానమునకు గురియైన ఏ వ్యక్తినైనా వారంటు లేకుండా అరెస్టు చేయవచ్చును మరియు వీలైనంత త్వరితముగా అతనికి అట్టి అరెస్టుకొరకు కారణములు తెలుపవలెను. అరెస్టు చేయుటకు అధికారము.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద అరెస్టు చేయు ప్రతి అధికారియు, అరెస్టు చేయబడిన వ్యక్తిని ఆ 'కేసులో' అధికారితగల మేజిస్ట్రేటు సమక్షమునకు లేక అత్యంత సమీపమునగల పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి సమక్షమునకు, అనావశ్యకమైన జాప్యము లేకుండ తీసుకునిపోవలెను లేక పంపవలెను మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 లోని 57వ పరిచ్ఛేదపు నిబంధనలు, వీలైనంతవరకు, ఏదేని అట్టి అరెస్టు విషయములో వర్తింపవలెను. 1974 లోని 2వది.

14. (1) కేంద్ర ప్రభుత్వముచే ఈ విషయమై సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అధికారము పొందిన కస్టమ్స్ అధికారి ఎవరైనను, సబ్–ఇన్‌స్పెక్టరు హోదాకంటె తక్కువకాని పోలీసు అధికారి లేక వలస అధికారి ఎవరైనను ఏ స్థలమైనా సోదా చేయవచ్చును మరియు 12వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు అపరాధము చేసెనని యుక్తముగ అనుమానింపదగిన ఏ వ్యక్తినుండియైనను పాస్‌పోర్టు లేక ప్రయాణ పత్రమును అభిగ్రహింపవచ్చును. సోదా మరియు అభిగ్రహణకు అధికారము.

*1974లో 2.*

(2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 లోని సోదాలు మరియు అభిగ్రహణకు సంబంధించిన నిబంధనలు, వీలైనంతమేరకు, ఈ పరిచ్ఛేదము క్రింద సోదాలు మరియు అభిగ్రహణంకు వర్తించును.

*కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వ మంజూరీ ఆవశ్యకత.*

15. కేంద్ర ప్రభుత్వము, లేక కేంద్ర ప్రభుత్వముచే ఈ విషయమై వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ప్రాధికారము పొందినట్టి అధికారి లేక ప్రాధికారి యొక్క పూర్వ మంజూరీ లేకుండ ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును గూర్చి ఏ వ్యక్తిపైనను ఎట్టి అభియోగము తేకూడదు.

*సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.*

16. ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ప్రభుత్వముపై లేక ఎవరేని అధికారి లేక ప్రాధికారిపై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఉండదు.

*పాస్‌పోర్టులు మరియు ప్రయాణ పత్రములు కేంద్ర ప్రభుత్వ ఆస్తిగా ఉండుట.*

17. ఈ చట్టము క్రింద జారీచేసిన పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము అన్ని వేళలందు ప్రభుత్వ ఆస్తిగా ఉండవలెను.

18. 1993 లోని 35వ చట్టపు 8వ పరిచ్ఛేదము ద్వారా 1.7.1993 నుండి వదిలిపెట్టబడినది.

*పాస్‌పోర్టులు మరియు ప్రయాణ పత్రములు కొన్ని దేశములకు ప్రయాణము చేయుట కొరకు చెల్లనివిగ ఉండుట.*

19. ఏదేని విదేశము,—

(ఎ) భారతదేశముపై బాహ్య దురాక్రమణ చేయుచున్న దేశమని, లేక

(బి) భారతదేశముపై బాహ్య దురాక్రమణ చేయుచున్న దేశమునకు తోడ్పడుచున్న దేశమని, లేక

(సి) సాయుధ పోరాటము జరుగుచున్న దేశమని,

(డి) ఆ దేశమునకు ప్రయాణము చేయుట వలన భారతదేశ ప్రభుత్వము యొక్క విదేశ వ్యవహారముల నిర్వహణ తీవ్రముగా చెడునని ప్రజాహితము దృష్ట్యా ఆ ప్రయాణమును పరిమితపరచవలసిన దేశమని కేంద్ర ప్రభుత్వముచే అధిసూచన జారీచేయబడిన మీదట—

అట్టి దేశముగుండా ప్రయాణము చేయుటకు లేక అట్టి దేశమును చూచుటకు పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము అట్టి ప్రయాణమునకు లేక అట్లు చూచుటకు ఏ సందర్భములోనైనను విహిత ప్రాధికారి ఆ విషయమున విహిత ప్రరూపములో ప్రత్యేకముగా పేర్ వ్రాసిననే తప్ప చెల్లకుండపోవును.

*భారతదేశ పౌరులు కానట్టి వ్యక్తులకు పాస్‌పోర్టులు, ప్రయాణ పత్రములు జారీచేయుట.*

20. పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము జారీచేయుటకు సంబంధించి పైన తెలిపిన నిబంధనలలో ఏమి ఉన్నప్పటికిని, ప్రజాహితము దృష్ట్యా భారతదేశ పౌరుడు కానట్టి వ్యక్తికి పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము జారీచేయుట లేక జారీ చేయించుట ఆవశ్యకమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినచో, ఆ ప్రభుత్వము అట్లు చేయవచ్చును.

J-7-4

21. కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింది అధికారము, లేక ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (1) క్రింది అధికారము లేక 24వ పరిచ్ఛేదము క్రింది అధికారము కాకుండ చట్టము క్రింద దానిచే వినియోగించదగు లేక నిర్వర్తించదగు ఏ అధికారము కొరకైనను లేక ఏ కృత్యము కొరకైనను ఆదేశము చేయవచ్చును; మరియు అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి విషయములకు సంబంధించి మరియు అట్టి షరతులు ఏవైనా ఉన్నచో, వాటికి లోబడి— ప్రత్యాయోజనము చేయుటకు అధికారము.

(ఎ) కేంద్ర ప్రభుత్వమునకు అధీనస్థుడైన అధికారి లేక ప్రాధికారి, లేక

(బి) ఏదైన రాజ్య ప్రభుత్వము లేక ఆ ప్రభుత్వమునకు అధీనుడైన ఎవరేని అధికారి లేక ప్రాధికారి, లేక

(సి) భారతదేశ రాయబార కార్యాలయము లేనట్టివంటి ఏదేని విదేశములో, అట్టి విదేశీ కాన్సులరు అధికారి,

అధిసూచనలో నిర్దిష్టపరచునట్లు వినియోగించవచ్చును లేక నిర్వర్తించవచ్చును.

22. కేంద్ర ప్రభుత్వము ప్రజాహితము దృష్ట్యా రాజపత్రములో అధిసూచన ద్వారా మరియు అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి షరతులు ఏవైన ఉన్నచో, వాటికి లోబడి,— మినహాయింపుకు అధికారము.

(ఎ) ఎవరేని వ్యక్తిని లేక తరగతి వ్యక్తులను ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేసిన నియమముల క్రింద అన్ని లేక ఏవైన నిబంధనల అమలు నుండి మినహాయించుట మరియు;

(బి) వేన్నైనంత తరచుగ, ఏదేని అట్టి అధిసూచనను రద్దు చేయుట మరియు మరల అట్టివంటి అధిసూచన ద్వారా వ్యక్తిని లేక తరగతి వ్యక్తులను అట్టి నిబంధనల అమలుకు లోబరచుట ఆవశ్యకమని లేక సముచితమని అభిప్రాయపడినయెడల అట్లు చేయవచ్చును.

23. ఈ చట్టపు నిబంధనలు, పాస్‌పోర్టు (భారతదేశ ప్రవేశ) చట్టము, 1920, వలస చట్టము, 1983, విదేశీయుల రిజిస్ట్రీకరణ చట్టము, 1939, విదేశీయుల చట్టము, 1946, శత్రువుతో వ్యాపారము (ఆత్యయిక నిబంధనలు కొనసాగింపు) చట్టము, 1947, విదేశీయుల శాసన (వర్జింపు మరియు సవరణ) చట్టము, 1962, విదేశీ మారక వినిమయ చట్టము, 1973 (1973లో 46) మరియు విదేశీయులకు మరియు విదేశీ మారకమునకు సంబంధించిన ఇతర అనుశాసనముల నిబంధనలకు అదనముగా ఉండును, వాటిని న్యూనపరచునవిగా ఉండవు. చట్టము కొన్ని అనుశాసనములకు అదనముగా ఉండుట. 1920లో 34. 1983లో 31. 1939లో 16. 1946లో 31. 1947 లో 16. 1962 లో 42.

24. (1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను, ఆ నియమములు ఈ క్రింది విషయములన్నింటి కొరకు లేక వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) పాస్‌పోర్టు ప్రాధికారుల యొక్క నియామకము, అధికారిత, నియంత్రణ మరియు కృత్యములు;

(బి) 4వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) మరియు ఉప-పరిచ్ఛేదము (2)లో క్రమముగా పేర్కొనబడిన పాస్‌పోర్టులు లేక ప్రయాణపత్రములు ఎవరికి జారీచేయనగునో ఆ తరగతుల వ్యక్తులు;

(సి) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము జారీచేయుటకు లేక నవీకరించుటకు లేక పాస్‌పోర్టు మీద లేక ప్రయాణపత్రము మీద వ్రాయుటకు, దరఖాస్తు ప్రరూపము మరియు వివరములు మరియు దరఖాస్తు నవీకరణ కొరకైనయెడల, ఎంత కాలములో దానిని చేయవలెను;

(డి) పాస్‌పోర్టులు మరియు ప్రయాణపత్రముల అమలు కొనసాగవలసిన కాలావధి;

(ఇ) ఏ ప్రరూపములో మరియు ఏ షరతులకు లోబడి వివిధ తరగతుల పాస్‌పోర్టులు మరియు ప్రయాణపత్రములు జారీచేయవలసియుండుట, నవీకరింపబడుట లేక మార్చుట;

(ఇఇ) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లోని విశదీకరణ ప్రయోజనముల కొరకు విదేశమును నిర్దిష్టపరచుట;

(ఎఫ్) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద పాస్‌పోర్టు జారీ కొరకు ఏదేని* దరఖాస్తును గూర్చి జారీచేసిన పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము లేక పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము మీద ఏదేని పిటీవ్రాతను మార్చుటకు లేక క్రొత్తగా పిటీవ్రాయుటకు చెల్లింపదగు ఫీజు మరియు ఈ చట్టము క్రింద ఏదేని అపీలు గూర్చి చెల్లింపదగు ఫీజు;

(జి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అపీలు ప్రాధికారుల నియామకము, అట్టి అపీలు ప్రాధికారుల అధికారిత మరియు అవి అనుసరింపవలసిన ప్రక్రియ;

(హెచ్) పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము విషయములో చేయదగిన సేవలో పోయిన, నష్టమయిన లేక నాశనమయిన పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము స్థానే డూప్లికేటు పాస్‌పోర్టు లేక ప్రయాణపత్రము జారీచేయుటతో సహా మరియు దాని కొరకు ఫీజులు;

(ఐ) విహితపరచిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము లేక ఏ విషయమును గూర్చి ఈ చట్టములో నిబంధన చేయలేదో లేక సరిపోని నిబంధన

---

* లేక 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1ఏ)లో నిర్దేశించిన విదేశము[illegible] సందర్శించడానికి

చేయబడినదో లేక ఏదేని ఇతర విషయము మరియు కేంద్ర ప్రభుత్వము చట్టమును సమంచితముగా అమలుచేయుటకు కొరకు అవసరమని అభిప్రాయపడు నిబంధన.

(3) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగ పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో అది అధివేశనములో నున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధి వరకు ఉంచబడవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకంటె ఎక్కువ అనుక్రమ అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు దానిని అట్లు ఉంచిన అధివేశనము గాని దాని అవ్యవహితానంతర అధివేశనము గాని ముగియులోపల ఆ నియమములలో ఏవేని మార్పులు చేయుటకు లేక ఆ నియమములు చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగ ప్రభావశూన్యమైనదగును. అయినప్పటికిని, ఆ నియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసన మాన్యతకైనను భంగము కలిగించదు.

25. భారత పాస్‌పోర్టుల చట్టము, 1920 లోని 1వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో, "భారత పాస్‌పోర్టుల చట్టము, 1920" అను పదములు మరియు అంకెలకు బదులు "పాస్‌పోర్టుల (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920" అను పదములు, బ్రాకెట్లు మరియు అంకెలు ఉంచవలెను. 1920లో 34వ చట్టపు సంగ్రహనామము యొక్క మార్పు.

26. (1) 1993 లోని 35వ చట్టపు 8వ పరిచ్ఛేదము ద్వారా 1.7.1993 నుండి వదిలిపెట్టబడినది.

27. (1) పాస్‌పోర్టుల అధ్యాదేశము, 1967 ఇందుమూలముగా రద్దు చేయబడినది. రద్దు మరియు వ్యావృత్తి. 1967లో 4.

(2) అట్లు రద్దయినప్పటికిని, సదరు అధ్యాదేశము క్రింద చేసిన దేనినైనను, లేక తీసికొనిన ఏ చర్యనైనను లేక చేసినట్లు లేక తీసుకున్నట్లు తాత్పర్యితమగు ఏ పనినైనను లేక చర్యనైనను 1967 మే 5వ తేదీన ఈ చట్టము ప్రారంభమైన ఎట్లో అట్లే ఈ చట్టము క్రింద చేసినట్లు లేక తీసుకొనినట్లు భావించవలెను.